అమరుడు యాదయ్యకు ఘన నివాళి

అమరుడు యాదయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 20 : తెలంగాణ అమరుడు సిరి పురం యాదయ్యకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిగురువారం తన స్వ గృహంలో నివాళులర్పించారు. ముందుగా చిన్నారులతో కలిసి తన నివాసంలో యాదయ్య చిత్రప టానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవి ష్యత్ కోసం అమరులై త్యాగాలు చేశారని, వారి త్యాగాలు వృథా కాకుండా వారు కన్న కళలు సాకారం చేసే దిశగా ఆశయాలకు అండగా నిలవాలని ప్రతిఒక్కరూ నిలవాలని సూచించారు. .

అగ్ని ప్రమాద బాధితుడిని పరామర్శ

అగ్ని ప్రమాద బాధి తుడు జీవన్‌రావును మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. జిల్లా కేంద్రంలోని న్యూ బాలాజీనగర్‌లో ఉన్న కార్పెంటర్ జీవన్‌రావు దుకాణం, గోదాం అగ్ని ప్రమాదానికి గురై బాధి తుడిని తీవ్ర నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఘటన స్థలానికి వెళ్లి ప్రమాదం జరి గిన వివరాలను అడిగి తెలుసు కొని విచారం వ్యక్తం చేశారు. ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వ పరంగా వచ్చే నష్టప రి హారం కోసం కృషి చేస్తానని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే జిల్లా కేంద్రంలోని పాతబజార్‌లో ఉన్న హనుమాన్ ఆలయ నిర్మాణ పనులను మాజీ మంత్రి గురువారం పరిశీలించారు. ఆలయంలో జరిగే పనులపై పలు సూచనలు, సల హాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, విజయ్‌కుమార్, నందిమల్ల అశోక్, ప్రేమ్‌నా థ్‌రెడ్డి, జోహె బ్‌హుస్సేన్, కంచె రవి, చిట్యాల రాము, ప్రేమ్‌కుమార్, యూసుఫ్, మునీశ్వర్, శివ, లక్ష్మణ్ నాగన్న, స్టార్ రహీం, ఇమ్రాన్, మహేశ్వర్ రెడ్డి, అరిఫ్, జోహెబ్ హుస్సేన్, పాషా ఉన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- **కలెక్టర్ ఆదర్శ్ సురభి**
- **కొత్తకోట తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల తనిఖీ**

కొత్త కోట, ఫిబ్రవరి 20 : ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు మంచి ఫలి తాలు సాధించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆకాం క్షించారు. కొత్తకోట మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి తనిఖీ చేశారు. పాఠశాలలోని వంట సామాగ్రి భద్రపరిచిన గదిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెస్ కమిటీ విద్యార్థుల సమక్షంలోనే మెస్‌కు సంబంధించిన కిరాణ సామాగ్రిని దించుకోవాలని సూచించారు. వస్తు వుల గడువు తేది సరిగ్గా ఉందా లేదా అనేది చూసు కోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల భోజనం వడ్డిం చడానికి ముందు సూపర్ వైజర్లు ఆహారాన్ని రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని పేర్కొన్నారు. ఒక వేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్లీ ఆహారాన్ని వండి విద్యార్థులకు పెట్టాలని సూచించారు. పాఠశాలలోని ఆహారం, వసతి ఎలా ఉందని విద్యార్థినులను అడుగగా చాలా మంచిగా ఉందని వారు బదులిచ్చారు. పదో తరగతి విద్యార్థినులు ఈ ఏడాది మంచి ఫలి తాలను సాధించాలని విద్యార్థినులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అధికారులు కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి మల్లికార్జున్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చెన్నమ్మ, పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి, అధికారులు ఉన్నారు.

నివాసం లేని ఇండ్లను గుర్తించి నోటీసులు జారీ చేయాలి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 20 : ఇప్పటి వరకు పట్టాలు ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్లల్లో అసలైన లబ్ధిదారులు నివాసం లేనివి గుర్తించి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జి.వెంకటేశ్వర్లు, పంచాయ తీరాజ్ కార్యనిర్వహక ఇంజినీర్, గృహ నిర్మాణ శాఖ అధికారులు , తాసీల్దార్లతో డబుల్ బెడ్రూం ఇండ్లపై సమీక్ష నిర్వ హిచారు. ఇటీవల డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించగా వాటిలో ఎవరైతే పట్టాలు పొందారో వారు నివాసం ఉండలేదనే విషయం గుర్తించినట్లు తెలిపారు. జిల్లాలో 1,488 డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి 543మందికి పేద కుటుంబాలుగా గుర్తించి లక్కీ డిప్ ద్వారా ఇళ్ల పట్టాలు అంద జేశారని, మరి కొన్ని రోడ్డు విస్తీర్ణంలో ఇళ్లు దుకా ణాలు కోల్పోయిన వారికి పట్టాలు అందజేశారని కానీ ఇచ్చి ఇండ్లలో అసలు పట్టాదారులు నివాసం ఉండకుండా అద్దెకు ఇవ్వడం, మరికొన్ని ఖాళీగా పడి ఉన్నట్లు తెలి సిందన్నారు. నిబం ధనల ప్రకారం డబుల్ బెడ్రూం ఇళ్లు అద్దెకు గాని, లీజ్‌కు లేదా అమ్ముకోవడానికి వీలు లేదని, అందువల్ల డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల జాబితా, ఇటీవల కుటుంబ సర్వేలో ఉన్న ఇంటి నెంబర్ల జాబితాను పరి శీలించి సంబంధిత తాసీల్దార్లు తమవెంట ఇంజినీరింగ్, పోలీస్ సిబ్బందిని వెంట తీసు కొని డబుల్ బెడ్రూం ఇండ్లను పరి శీలించాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న వాటిని ప్రభుత్వ అధీనంలోకి తీసు కొని అద్దెకు ఉన్న వారికి ఫారం 2, అసలు పట్టాదారు కు ఫారం 1 ద్వారా నోటీసు లు జారీ చేయాలని ఆదేశించారు. స్వాధీనం చేసుకున్న ఇండ్లను ఇందిరమ్మ ఇండ్ల కో సం దరఖాస్తు చేసుకున్న అ ర్హులకు ఇచ్చేవిధంగా చర్యలు తీసు కోవాలని సూచించారు. అదేవి ధంగా ఎక్కడైతే 90శా తానికి పైగా డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉంటున్నారో అలాంటి కాల నీకి అవసరమైన మౌలిక సదుపాయాలు ఏం కావాలో నివేదిక సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. సమా వేశంలో అదనపు కలెక్టర్ జి.వెంక టేశ్వర్లు, పంచాయతీ కార్యనిర్వాహక ఇంజనీరు మల్లయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తాసీల్దార్లు తదితరులు ఉన్నారు.

కొత్తకోట మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

బంజారాలకు అహింసా సిద్ధాంతాన్ని నేర్పిన మహాత్ముడు

మాట్లాడుతున్న గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

- **ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి**

గద్వాల, ఫిబ్రవరి 20 : బంజార సమాజపు ఆశాజ్యోతి సేవాలాల్ మహారాజ్ అని బంజారాలకు అహింసా సిద్ధాం తాన్ని నేర్పించిన మహాత్ముడు అని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సంత్‌సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరిం చుకొని జిల్లా కేంద్రంలోని లక్ష్మీ వేంక టేశ్వరస్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వ హిచి హోమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల కోరిక అయినా నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్నట్లు ప్రక టించారు. అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ మనిషిగా జన్మించి మహా నీయుడిగా గిరిజన తండాల ప్రజల్లో దేవుడిగా నిలిచాడన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాం త్‌రెడ్డి, నాయకులు విజయ్, రాజశేఖర్, వీరేశ్‌నాయక్, సురేశ్‌నాయక్, గిరిజన తండాల నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు కేటీదొడ్డి మండల ఎస్టీ గురుకుల పాఠశాల బాలికలు బంజార సంప్రదాయ వస్త్రాలు ధరించి చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి

20 ఏండ్ల కళ నెరవేరిన రోజు

మల్దకల్, ఫిబ్రవరి 20 : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిని కాజేయాలని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ప్రజలను 20 ఏండ్లుగా కోర్టుల తిప్పుతున్నారని లక్ష్మీవేంక టేశ్వర స్వామి అశీస్సులతో నేడు కోర్టు తీర్పు గ్రామ పంచాయతీకే చెందే విధంగా తీర్పు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ చౌక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలోని గ్రామ పంచాయతీ భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కబ్జా చేసి తమదే ఆ స్థలమని కోర్టుకు వెళ్లారన్నారు. కాని తిమ్మప్ప స్వామి దయ వల్ల అది గ్రామ పంచాయ తీకి దక్కిందన్నారు. అనంతరం రూ.50ల క్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్డును పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, మాజీ ఎంపీపీలు సత్యా రెడ్డి, రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, పటేల్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాకోబు, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, నరేందర్, చంద్ర శేఖర్ రెడ్డి, అజయ్, పరుశరాముడు, తూంక్రి ష్ణారెడ్డి, సవారన్న, తిమ్మరాజు, తిమ్మప్ప, మల్దకల్ పాల్గొన్నారు.

పోషకాహారంతో విద్యార్థులకు ఆరోగ్య పరిపుష్టి

- **కలెక్టర్ సంతోష్**

గట్టు, ఫిబ్రవరి 20 : పోషకాహారంతో కూడిన సమ తుల్య మైన భోజనంతోనే విద్యార్థుల ఆరోగ్యం పరిపుష్టిగా ఉంటుందని కలెక్టర్ సంతోష్ స్పష్టం చేశారు. మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల/క ళాశాలను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం నిర్వహణను పరిశీలించారు. వంట సామగ్రి, కిచెన్‌షెడ్, స్టాకు గదులు, స్టోర్‌రూంలో నిల్వ ఉంచిన సరుకుల నాణ్యత, వాటి కాల పరి మితిని పరి శీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని విధిగా అందించాలన్నారు. ఆహార పదార్థాల రుచి తోపాటు శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. నాసిరకం సరుకులు, ఆహార పదార్థాలను రాజీ పడకుండా వెనక్కు పంపించాలని స్పష్టం చేశారు. తాగు నీరు స్వచ్ఛంగా ఉండేలా చూసు కోవాలన్నారు. విద్యార్థినులతో మాట్లాడిన కలెక్టర్ మెనూ ఎలా అందుతోంది? ఆహార పదార్థాల రుచి, శుచిని అడిగి తెలుసుకుని వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు కలెక్టర్ మండల మహిళా సమాఖ్య భవనాన్ని పరి శీలించి ఉపాధి హామీ పనుల ప్రగతిని పరిశీలించారు. జాబ్‌కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలని స్పష్టంచేశారు. ఈ సందర్భంగా జాబ్‌కార్డుల తయారీ, డాటా ఎంట్రీ వివరాలతోపాటు రిజిస్టర్‌లను పరిశీలించారు. యాసంగి వ్యవసాయ పనులు ముగుస్తున్న నేపథ్యంలో ఉపాధిహామీ ద్వారా వ్యవసాయ పనులను వేగవంతం చేయాలని ఏపీవో స్వామిని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మండల ప్రత్యేకాధికారి గోవిందయ్య, తాసీల్దార్ సలీముద్దీన్, ఎంపీడీవో చెన్నయ్య, గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ శోభరాణి, ఏపీవో స్వామి, ఉపా ధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ముందుండాలి

పదో తరగతి ఫలి తాల్లో రాష్ట్రస్థాయిలో ముందు వరుసలో ఉండాలని కలెక్టర్ సంతోష్ స్పష్టం చేశారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/క ళాశాలలో పదో తరగతి యాక్షన్‌ప్లాన్‌పై నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంఈవోలు, హెచ్‌ఎంలతో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన దిశానిర్దేశం చేశారు. గతేడాది పది ఫలితాల్లో జిల్లా 32వ స్థానం సాధించిందని, ఇది పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గట్టు, కేటీదొడ్డి మండలాలు వెనుక బాటుతనంలో ఉన్నాయనే భావనను వీడి, పదిలో మంచి ఫలి తాలు సాధించేవిధంగా విద్యాశాఖాధికారులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యా యులు కృషిచే యాలని కోరారు. పది పరీక్షలు ముగిసేవరకు ప్రతి సబ్జెక్ట్ ఉపా ధ్యాయుడు బాధ్యతతో మెలగి విద్యార్థుల చదు వులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సంతోష్ స్పష్టంచేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో అబ్దుల్ గని, ప్రత్యేకాధికారులు గోవిందయ్య, షకీలాబాను, సంగీత లక్ష్మి, వెంకటేశ్వర్లు, ప్రియాంక, అక్బర్‌భాషా, ఎంపీడీవో చెన్నయ్య పాల్గొన్నారు.

గట్టులోని బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్ సంతోష్

22న జాబ్ మేళా

గద్వాలటౌన్, ఫిబ్రవరి 20: జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు వివిధ కంపెనీల్లో శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈనెల 22వ తేదీ బీసీ స్టడిసర్కిల్‌లో జాబ్ మేళా నిర్వ హిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక గురువారం ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 35 ఏండ్లు ఉండి ఎస్ఎ స్సీ, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత కలిగి ఉండాలన్నారు. వివరాలకు 9948570 242, 6303430789 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

పీఎఫ్ బకాయిలను విడుదల చేయాలి

గద్వాలటౌన్, ఫిబ్రవరి 20 : మున్సిపాలిటి సిబ్బందికి, కార్మికులకు చెల్లించాల్సిన పీఎఫ్,ఈఎస్ఐ పది నెలల బకాయిలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్య క్షుడు వెంక టస్వామి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కమిషనర్ దశర థ్‌కు ఆయన కార్యాలయంలో గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎంప్లా యీస్‌యూనియన్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పీఎ ఫ్‌ను వారి ఖాతాలో జమ చేయని కారణంగా ఇబ్బందులకు గుర వుతూ రన్న విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. నాలుగు నెలలకోసారి వేతనాలు చెల్లిం చడం వల్ల వారి కుటుంబాలు గడవడం కష్టంగా ఉందన్నారు. కేటగిరిల వారీగా వేతనాలు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు నర్సిం హ, శివ, రవి, హన్మంతు, లలితమ్మ, నాగమణి పాల్గొన్నారు.

జూలేకల్ పాఠశాలలో సబ్జెక్ట్ మేళా

వడ్డేపల్లి, ఫిబ్రవరి 20 : మండలంలోని జూలేకల్ యూపీఎస్ పాఠశాలలో గురువారం సర్వశిక్షా అభియాన్ ఎంవీ ఫౌండేషన వారి ఆధ్వర్యంలో హెచ్ఎం పుష్పలత అధ్య క్షతన సబ్జెక్ట్ మేళా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈవో నర్సిం హులు హాజరయ్యారు. తెలుగు, గణితం, ఈవీఎస్, ఇంగ్లిష్ సబ్జెక్టుల వారీగా మూడో నుంచి ఏడో తరగతి వరకు పిల్లలు వివిధ రకాలైన టీఎల్ఎం మెటీరియల్స్‌ను ప్రదర్శించి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ 700రకాల టీఎల్ఎంలను తయారు చేసి వివరిం చడం అభినంద నీయమన్నారు. కార్యక్రమంలో జీహె చ్‌ఎం అన్వర్ ఉల్ హక్, ఏఏపీసీ చైర్మన్ స్రవంతి, హెచ్ఎంలు తేజానాయక్, శేఖర్ బాబు, మురళీధర్ గౌడ్, యాదయ్య గ్రామ పెద్దలు సీఆర్‌పీ పరమేశ్, ఎంవీ ఫౌండేషన్ హని విరెడ్డి, మొబిలైజర్ బడేసాబ్, వెంకటేశ్‌యాదవ్, సుధాకర్, శశికళ పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వృద్ధుడు మృతి

రాజోళి, ఫిబ్రవరి 20 : మండలంలోని శాంతినగర్ ప్రధాన రహదారి ప్రాంతంలో నిర్మిస్తున్న భారత్ మాలకు సంబంధించిన రోడ్డులో వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకున్నది. ఎస్సై జగదీశ్ కథనం మేరకు కర్నూల్ జిల్లా ఎదురూరు గ్రామానికి చెందిన చాకలి దుబ్బన్న(73) ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో రహదారి పనులు చేపడుతున్న టిప్పర్ ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న చాకలి దుబ్బన కూడి కాలు తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు 108కు ఫోన్ చేసి కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం 10గంటలకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి కుమారుడు చాకలి మద్దిలేటి ఫిర్యాదు మేరకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

డిజిటల్ క్రాప్ సర్వేపై ఉన్న ఇబ్బందులు తొలగించాలి

- **డీఏవోకి వినతి పత్రం అందజేసిన ఏఈవోలు**

డీఏవోకి వినతిపత్రం అందజేస్తున్న ఏఈవోలు

గద్వాల, ఫిబ్రవరి 20: డిజిటల్ క్రాప్ సర్వే చేసే సమయంలో ఇబ్బందులు ఎదు ర్కొంటున్నామని, అందుకని ఇబ్బందులు, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో డీఏవో సక్రియనాయ క్‌కు ఏఈవోలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఈవోలు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పంటలు నమోదు చేసే క్రమంలో ఎవరు సపోర్టు లేకుండా, ఎటువంటి సదుపా యాలు లేకుండా ఇప్ప టికి వరకు సర్వే చేస్తున్నామని, కానీ ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో విప రీతమైన ఎండలోల మహిళా ఉద్యోగులు ఒంటరిగా వెళ్లడం సాధ్యం కాదన్నారు. వివిధ రాష్ట్రాల్లో కేంద్రప్రభుత్వం డిజిటల్ క్రాఫ్ట్ సర్వేని ఏ విధంగా అమలు చేస్తున్నారో ఆ విధంగా మన రాష్ట్రంలో అమలు చేయాలని వారు కోరారు. అందుకు సాను కూలంగా స్పందించిన డీఏవో మీ సమస్యలను ప్రభుత్వంతో పాటు రాష్ట్రవ్యవసాయశాఖ కమిషనర్ దృష్టికి తీసు కెళ్తానని హామీ ఇచ్చారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారిని కలిసిన వారిలో ఏఈవోలు జెన్ని ఫర్, స్వాతి, అనూష, ఉషశ్రీ, హిమ బిందు, మానస, హసీనా, జోహన, ఏఈవో పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

పాన్‌గల్, ఫిబ్రవరి 20: గ్రామపంచాయతీల్లో పేరుక పోయిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రేమద్దుల గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వ హిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రెండేళ్లుగా పేరుకపో యాయని, జిల్లావ్యాప్తంగా రూ.2కోట్ల వరకు బకా యిలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలివిగాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెర వేర్చడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. గ్రామాల్లోని సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం నాయకులు వెంకటయ్య, ఆంజ నేయులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రావుల గిరిధర్

- **ఎస్పీ రావుల గిరిధర్**

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 20 : పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడు అందు బాటులో ఉండాలని ఎస్పీ రావుల గిరి ధర్ అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఎస్పీ నేరసమీక్ష నిర్వహించి పెండింగ్ కేసులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డీ ఎస్పీ, సీఐలు తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను సందర్శించి వారి పనితీరు సమీక్షించాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో 24గం టలు పెట్రోలింగ్ గస్తీ ఉండాలన్నారు. నేరస్తులను పట్టు కోవడంలో, నేరపరి శో ధనలో, సాంకేతిక ఆధారాలను, సీసీటీవీ కెమెరాలను ఉప యోగి చుకోవాలని అధికారులను సూచించారు. పాత నేరస్తుల కదలికల మీద నిఘా ఉంచాలన్నారు. నూతన న్యాయ చట్టాల గురించి అధికారులు, సిబ్బంది సంపూర్ణ పరి జ్ఞానం కలిగి ఉండాలని , చట్టపరిధిలోనే పనిచేయాలని, దర్యాప్తు నిబం ధనలకు అనుగు ణంగా నేర పరిశో ధన జరగాలని సూచించారు. మహిళా సంరక్షణ కోసం కట్టుదిట్ట మైన చర్యలు తీసు కోవాలని, షీటీమ్స్ బృందాలను మరింత బలో పేతం చేయాలని పేర్కొన్నారు. గంజాయి సరఫరా, విని యోగం మీద ఉక్కుపాదం మోపాలని, యువత మత్తు పదార్థా బారిన పడకుండా అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవ రైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని హె చ్చరించారు. సమీక్షా సమా వేశంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐలు రాంబాబు, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్ స్పెక్టర్ నరేశ్, డీసీఆర్బీ ఎస్సై తిరుపతి రెడ్డి అన్ని పోలీస్ స్టే షన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానితులకు క్షయవ్యాధి పరీక్షలు చేయాలి

పెద్దమందడి, ఫిబ్రవరి 20 : అనుమాని తులకు ప్రతి ఒక్కరికీ టీబీ శాంపిల్స్ సేకరణ, ఎక్స్‌రేలు చేప ట్టాలని జిల్లా వైద్యాధికారి సాయినా థ్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మంగంపల్లి, వెల్టూరు గ్రామాల్లో చేపట్టిన టీబీ శాంపిల్స్ సేకరణ, ఎక్స్‌రే కార్యక్రమాలను ఆయన పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 8 సబ్ సెంటర్ల పరిధిలో క్షయవ్యాధి వంద రోజుల కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో టీబీ శాంపిల్స్ సేకరణ, ఎక్స్‌రే కార్యక్రమాలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజలు సహకరించి అనుమానిత వ్యక్తులను గుర్తించి వారికి పరీక్షలు నిర్వ హిచేలా చూడాలన్నారు. అదేవి ధంగా మొదటి రోజు మంగంపల్లిలో 98, వెల్టూరులో 115 మంది ఎక్స్‌రే తీసినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూ నైజేషన్ అధికారి పరిమళ, వైద్యాధికారి డాక్టర్ మంజుల, ఎంపీడీవో సద్గుణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెబ్బేరు, ఫిబ్రవరి 20: పెబ్బేరు మండలం రంగాపురం వద్ద జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. రంగాపురం గ్రామానికి చెందిన తిరుపతమ్మ(50) రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వెళ్లే కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. ఈ మేరకు ఎస్సై హరిప్రసాదరెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

మదనాపురం, ఫిబ్రవరి 20: రైలు కింద పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకున్నది. ఎస్సై కథనం ప్రకారం బుధవారం రాత్రి 9 గంటల సమయంలో వనపర్తి రోడ్, శ్రీరాంనగర్ రైల్వే స్టేషన్ల మధ్య రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ దవాఖానలోని మార్చురికి తరలించినట్లు తెలిపారు.

బీసీ పొలిటికల్ జేఏసీ మండల కమిటీ ఎన్నిక

గోపాల్‌పేట, ఫిబ్రవరి 20 : ఏదుల మండల బీసీ పొలి టికల్ జేఏసీ నూతన కమిటీని గురువారం రాష్ట్ర చైర్మన్ రాచాల యుగేం ధర్‌గౌడ్ సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గువ్వల హన్మంత్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా జానకిరాముడు యాద వ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. త్వరలో అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి రాబోవు పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్య క్షుడు తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న, మాజీ సర్పంచ్ మశన్న నాయకులు పరశురా ములు, రమేశ్, వెంకటయ్య, రాముడు, ఉస్సేన్, నారాయణరెడ్డి, శ్రీనివా స్‌రెడ్డి, రాజు, భీమయ్య, గాలయ్య, శ్రీను పాల్గొన్నారు.

సమయాన్ని వృథా చేయొద్దు

పాన్‌గల్, ఫిబ్రవరి 20 : పరీక్షలు సమీపిస్తున్న దృష్ట్యా సమ యాన్ని వృథా చేసుకోకుండా ప్రణా ళికాబద్ధంగా చదవాలని ఎంఈవో శ్రీనివాసులు అన్నారు. మండలకేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలను గురువారం తనిఖీ చేసి టెన్త్ విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థి జీవితంలో చాలా కీలకమన్నారు. అనంతరం సైకలాజిస్టు యండ మురళీ వీరేంద్రనాథ్ రచించిన టాప్ ర్యాంక్ నూరు సూత్రాలు అనే పుస్తకాన్ని విద్యార్థులకు పంపిణీ చేశారు. సమావేశంలో పాఠశాల ఇన్‌చార్జి కిర ణ్‌కుమార్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఖిల్లా ఘణపురం, ఫిబ్రవరి 20 : మండలంలోని సోలీపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. కలెక్టర్‌గా చందన, ఆర్జేడీగా రాకేశ్, డీఈవోగా స్వాతి, ఎంఈవోగా వసంత, హెచ్ఎంగా పూజిత లతోపాటు మరికొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యా యులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపా ధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోలీపూర్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నిర్వహించుకుంటున్న దృశ్యం

లావాదేవీలను గుర్తించడం కీలకం

- **అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

వనపర్తిటౌన్, ఫిబ్రవరి 20 : ఆదాయపు పన్ను ఎగవేతదారులను కట్టడి చేయ డానికి అధిక మొత్తంలో చేసే లావాదేవీలను గుర్తించడం కీలకమని అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు అన్నారు. గురువారం కలెక్ట రేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో తాసీల్దార్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్ను ఎగ వేతదారులను కట్టడి చేయడా నికి అధిక మొత్తంలో చేసే లావా దేవీలను గుర్తించడం కీలకమన్నారు. అందులో భాగంగా సీసీఎల్ఏ సూచన మేరకు తాసీల్దార్లు స్పెసిఫైడ్ ఫైనాన్షియల్ ట్రాన్సక్షన్సను రిపోర్ట్ చేయడంపై అవగా హన కల్పించారు. ఇందులో భాగంగా రూ.30లక్షల పైన జరిగిన లావా దేవీలను గుర్తించి ఆదాయ పన్ను శాఖకు రిపోర్టు చేయవల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

దిమ్మెను ఏర్పాటు చేయాలి

రేవల్లి, ఫిబ్రవరి 20 : మండలంలోని నాగ పూల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ దిమ్మెను ధ్వంసం చేశారని మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీశైలం, పార్టీ సభ్యులు ఆరో పిస్తున్నారు. మాజీ ఎంపీటీసీ శ్రీశైలం గురువారం మాట్లాడుతూ... కొత్త నిర్మిస్తున్న సింగిల్ విండో భవన నిర్మాణ పనులకు పార్టీ జెండాపైపు వాడుకుంటున్నారని దీనిని బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటన పార్టీ, నాయకుల మనోభావాలు దెబ్బతీసేలా ఉందని, గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ లేదన్నట్లు కొందరు చేస్తున్నారని ఆరో పించారు. దిమ్మెను యధా స్థానంలో నిర్మించాలని గ్రామ, పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

- **మండల ప్రత్యేకాధికారి రామలింగేశ్వర గౌడ్**

అయిజ, ఫిబ్రవరి 20 : వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివార ణకు చర్యలు తీసు కోవాలని జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్, మండల ప్రత్యేకాధికారి రామలింగేశ్వర గౌడ్ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం పట్ట ణంలోని మండల పరిషత్ సమావేశం హాలులో నీటిఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై కార్యదర్శులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం సర ఫరా అవుతున్న మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయ రం లేకుండా ఇంటింటికీ నల్లా నీరు చేరేలా చూడాలన్నారు. పైప్‌లైన్ల లీకేజీలను అరికట్టాలన్నారు. ప్రత్యామ్నాయ చర్యల్లో భాగంగా బోర్లు, చేతి పంపులు, మోటర్లను మరమ్మతులు చేపట్టి సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో వెంకటయ్య, ఎంపీవో మహేశ్, ఇంట్రా ఏఈఈ సందీప్‌కుమార్ రెడ్డి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి రామలింగేశ్వర గౌడ్

పంట బోనస్ రైతు ఖాతాలో జమ చేయాలి

వీపనగండ్ల, ఫిబ్రవరి 20 : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీలో భాగంగా క్వింటా వరి పంటకు రూ.500 బోనస్ ఇస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టు కోవాలని రైతు సంఘం జిల్లా అధ్య క్షుడు బాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని బొల్లారం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను మభ్య పెట్టడం కోసం ప్రారం భంలో 10శాతం రైతులకు మాత్రమే వరి బోనస్ డబ్బులు వేసి..90శాతం మంది రైతులకు ఇప్పటి వరకు జమ చేయకపోవడంతో అనేక మంది రైతులు ఆందో ళనకు గుర వుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవి ధంగా 45 శాతం మంది రైతులకు ఇప్పటి వరకు రుణ మాఫీ కాక పోవడంపై అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రైతు భరోసా మూడు ఎకరాల వరకు వేశామని ప్రభుత్వం చెప్పినప్పటికీ.. ఇప్పటి వరకు 30 శాతం వరకు కూడా అంద జేయ లేదన్నారు. కార్యక్రమంలో కృష్ణయ్య, బాల గౌడ్ తిరుపతయ్య పాల్గొన్నారు.